# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## కరెంటు కోసం పడిగాపులు కాసేది..



చిట్యాల, నవంబర్ 21 ; సమైక్య పాలకులు ఏ నాడూ రైతుల కోసం ఆలోచన చేయలే. ఎవుసం అంటేనే నరకం అనే దుస్థితికి కాంగ్రెస్ తీసుకొచ్చింది. కరెంట్ ఇయ్యకుండా రైతులను అరిగోస పెట్టింది. కరెంట్ ఎప్పుడు వస్తదో తెలియక పొలాల్లో మంచెలు వేసుకుని, గడ్డివాములు దగ్గర కూసోని రైతులు పడిగాపులు కాసెటోళ్లు. విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ కార్యాలయాలను ముట్టడించేటోళ్లు. గ్రామాలు, పట్టణాల్లో కరెంట్ ఉండేది కాదు. ఊళ్లలో సాయంత్రం 6 గంటలకు వచ్చే కరెంట్ తెల్లారే సరికి ఉండక పోయేది. పరిశ్రమల్లోనైతే పీక్ అవర్‌లో విద్యుత్ వాడకుండా అడ్డుకునేది. పొద్దంతా కరెంట్ లేక షాపులు, వాణిజ్య సముదాయల్లో జనరేటర్లు పెట్టుకునేటళ్లు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మితే ఆ రోజులు మళ్ల వస్తయనే సందేహం ప్రజల్లోనూ మొదలైంది. ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ నడుస్తున్నది.

*–చింతల చిన్న సాంబయ్య, ధర్మరావుపల్లి, చిట్యాల*

## బీఆర్ఎస్ పాలనలో కరెంటుకు ధోకాలేదు

ములుగురూరల్, నవంబర్ 21 : తెలంగాణ వచ్చిన కాన్నుంచి మా రైతులకు అంతా మంచిగనే ఉంది. కేసీఆర్ సారు ఇచ్చే రైతుబంధు పైసలు అదునుకు పడుతున్నయ్. కరెంట్‌కు అయితే ధోకా లేదు. నీళ్లు కూడా పుష్కలంగా ఉంటున్నయ్. తెల్లందాక బావుల కాడ పండుకొని కరంట్ కోసం కావలి కాసి పొలాలకు నీరు పెట్టే బాధలు తప్పినయ్. కేసీఆర్ సారు 24 గంటల కరెంటు ఇస్తుండడంతో పొద్దాక బావుల కాడికి పోతూ పంటలకు నీరు పెడుతూ వేరే పనులు కూడా చేసుకుంటున్నం. కాంగ్రెస్ నాయకు లు 3గంటల కరెంట్ ఇస్తమంటున్నరు అంటే రైతుల ను మళ్ల ఇబ్బందులు గురిచేస్తరా ఏంది. మూడు గంటల కరెంట్ దండుగ. ఇప్పుడు ఉన్న కరెంట్ చాలు.

*– ఈద వీరస్వామి, జాకారం, ములుగు మండలం*



## ఇప్పడే మంచిగున్నది

ములుగురూరల్, నవంబర్ 21 : ఇప్పుడు ఇచ్చే 24గంటల కరెంటే మంచిగ ఉన్నది. మూడు గంటల కరెంట్ అంటే ఎవుసం వెనుక పడినట్లే. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్, పెద్ద మోటర్లతో నీళ్లు పారించుకోవాలని అంటున్నరు. ఇది సాధ్యమయ్యేపనేనా? ఎవుసం తెలువనోళ్లు ఇట్లనే మాట్లాడుతరు. రైతుల బాధలు తెలిసిన కేసీఆర్ సారు రైతు బంధు, రైతు బీమా, పంట పెట్టుబడి ఇచ్చి ఆదుకుంటున్నడు. ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తే మంచిదే కదా. ఇంకిన్ని మంచి పథకాలు తేవాలె కానీ, గీ కాంగ్రెసోళ్లు మూడు గంటలు సాలు అంటున్నరు. నాకు రెండు ఎకరాల పొలం ఉన్నది. దానికి నీరు పారాలంటే 9 గంటల పడుతున్నది. 3 గంటలతో ఎవుసం ఎట్ల చేయాలే.

*– ముత్యాల రాములు, అబ్బాపురం, ములుగు మండలం*



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE



★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

WANTED




★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565



## 10హెచ్‌పీ మోటర్ పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్

మహదేవపూర్, నవంబర్ 21 : కాంగ్రెస్ పాలనలో కరెంట్ సమస్యతో నానా తంటాలు పడ్డం. పొలానికి నీరు సరిపోక ఎండి పోయేది. సీఎం కేసీఆర్ వచ్చినంక కరెంట్ బాధలు తీరినయ్. కాంగ్రెస్ పాలనలో రాత్రి పూట కరెంట్ ఇచ్చేటోళ్లు . పంటలకు నీళ్లు పెట్టడానికి గోస పడేది. రాత్రి నిద్ర కూడా ఉండేది కాదు. ఆరిగోస పడుకుంటనే వ్యవసాయం చేసి కాలం ఎల్లదీసినం. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇవ్వడంతో రైతుల కష్టాలు తీరినయ్. సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నం. గిప్పుడు రేవంత్ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నడు. ఆయనకు వ్యవసాయం తెలుసా? అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నడు. 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేయాలంటే మాలాంటి చిన్న సన్నకారు రైతులకు సాధ్యమైతదా? ఒకవేళ ఖర్చు చేసి పెట్టుకున్నా ట్రాన్స్ ఫార్మర్లు ఉంటాయా? లోడ్ ఎక్కువై కాలిపోయే ప్రమాదం ఉంది. కాంగ్రెస్ ను నమ్ముకుంటే కష్టాలను కొనితెచ్చుకున్నట్లే. ఇబ్బంది లేకుండా మంచిగ వ్యవసాయం చేసుకుంటున్న రైతులను ఆగం చేసేందేంకు కుట్రలు చేస్తున్నరు.

*–తుంగల రమేశ్, మహదేవపూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా*





## గంటలో పని అయిపోయింది

ఏటూరునాగారం, నవంబర్ 21 : వారసత్వంగా వచ్చిన భూములను పంచుకునేందుకు స్లాట్ బుక్ చేసుకున్న వారం రోజుల్లో పని అయిపోయింది. స్లాట్ ఇచ్చిన గడువు రోజులు తహసీల్దార్ కార్యాలయానికి వెళితే ఒక గంటలో పేరు మార్పిడి అయింది. లేకుంటే రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. అధికారులు పహాణీలు అంటారు. రికార్డులు అంటారు. చేత్వార్ పట్టా అంటారు. కార్యాలయాల్లో అనేక విధాలుగా కిరికిరి పెడుతారు. మంచిగా పనిచేసే ధరణిని చెడగొట్టుడెందుకు. స్లాట్ బుక్ చేసిన రోజునే మీ సేవలో రుసుము చెల్లించాల్సి ఉంటుంది. పట్టాలు ఇచ్చేపుడు ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వలేదు. ధరణి పోతే రైతుకు దిక్కు, మొక్కు లేకుండా ఉంటది. ధరణి పోర్టల్‌తో ఎంతో ప్రయోజనం ఉంది. రైతుకు భరోసా ఉంటుంది. తీసేస్తే అధికారులు కొత్త కొత్త కాలమ్‌లు పెట్టి ఇబ్బంది పెడుతారు. ధరణి ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం ఉంది. తీసేసి ఆగం చేయద్దు.

*– ముక్కెర భిక్షపతి, ఏటూరునాగారం.*

## ధరణి తీస్తే పాత రోజులు వస్తాయి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 21: ధరణి వచ్చాక రైతుల భూములకు రక్షణ ఏర్పడింది. కాంగ్రెసోళ్లు అధికారం కోసం ధరణిని రద్దు చేసి భూమాత పోర్టల్ పెడతామనడం సరికాదు. గతంలో భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మధ్యవర్తులను పట్టుకోవాల్సి వచ్చేది. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకురావడంతో తిప్పలు తప్పినయ్. దళారీ వ్యవస్థ కనిపిస్తలేదు. ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల్లోనే ఎవరికీ రూపాయి లంచం ఇవ్వకుండానే రిజిస్ట్రేషన్ అవుతుంది. భూమి విలువ కూడా పెరిగింది. ఎంత ప్రయత్నించినా ప్రభుత్వ భూములు కబ్జాకు గురికావు. ఎవరైనా అక్రమంగా భూమిని ఎక్కించుకుని ఉంటే తొలగించవచ్చు. రైతుల భూమిని మ్యాప్ ద్వారా చూసుకోవచ్చు. పాత, కొత్త పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇవన్నీ రైతులకు ఉపయోగపడేలా ధరణి తీసుకువచ్చారు. రైతుల బాగు కోసం ఆలోచించే నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమే. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రైతుల భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తాయి.

*–కొడారి ఓదెలు, భాస్కర్‌గడ్డ, భూపాలపల్లి మండలం*

## లంచాల బాధ తప్పింది



ములుగు, నవంబర్21 (నమస్తే తెలంగాణ) : పట్వారీ వ్యవస్థ బంద్ చేసి ప్రభుత్వం మంచి పని చేసింది. అప్పుడు పట్టాలు కావాలంటే పొద్దుగూకే వరకు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేది. పట్వారులకు రైతులు లంచాలు ఇచ్చేది. అయినా పనులు కాకపోయేది. ఒక్కోసారి వాళ్లు తబాదులవుడో.. రిటైర్డ్ అవుడో జరిగేది. భూములు అమ్ముకుంటే పేరు మార్చుకునేందుకు ఎన్ని రోజులు పడుతుందో తెలువకపోయేది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిన కానుంచి లంచాలు, కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పినయ్. భూముల రేట్లు ఇంతగనం పెరిగినయ్ అంటే ధరణితోనే. ఒక్కసారి ధరణి పట్టాలో పేరు ఎక్కిదంటే వాళ్లు, వీళ్లు పేరు మారుస్తరు అనే బాధ లేదు.

*– గోనె సాంబయ్య, అబ్బాపురం, ములుగు మండలం*

## ఓట్ల కోసం మభ్యపెడుతున్నరు

పలిమెల, నవంబర్ 21 : ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ నాయకులు రైతులను మభ్యపెడుతున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమాత్రం పట్టించుకోలే. పారదర్శకంగా అమలవుతున్న ధరణి ఫోర్టల్‌ను తీసేస్తమని చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ రైతుల కష్టాలు తీర్చేందుకు ధరణిని తీసుకొచ్చిండు. గత ప్రభుత్వాల్లో ఒకరి భూమి మరోకరి పేరుపై ఎక్కిస్తుండే. మళ్లీ మన పేరుపై రావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. పట్వారీలకు లంచం ఇస్తే గాని భూమి రికార్డులు మారేవి కాదు. కాంగ్రెసోళ్లు భూముల విషయంలో మళ్లీ మునుపటి లెక్కనే చేస్తామంటున్నరు. ధరణితోనే రైతుబంధు పైసలు, రైతు బీమా వస్తున్నది. ధరణిని తీసేస్తమంటున్న కాంగ్రెస్‌ను రైతులంతా కలిసి బంగాళాఖాతంలో కలపాలి.

*– ఇందూరి రాజబాపు, పలిమెల*

